ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.08.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నషా ముక్త భారత్ ఉద్యమం ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం దేశ యువత చేపట్టిన సంకల్పమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు మన్ కీ బాత్ 137 వ సంచికలో ఆయన ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు.

2. పండుగలు, సంప్రదాయాలని నిలబెట్టడమే కాకుండా ప్రజల మధ్య దృఢమైన సంబంధాలను పెంపొందిస్తాయని ప్రధానమంత్రి అన్నారు.

3. నేపాల్ ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 734కి పెరిగింది. మళ్ళీ వరదలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. ఉజ్బెకిస్థాన్ లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు తాష్కెంట్ లో ఆ దేశ అధ్యక్షుడు Shavkat Mirziyoyev తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

--------------------------------

**PM - MANN KI BAAT**

దేశవ్యాప్తంగా 'నషా-ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' ప్రచారం వేగంగా ఊపందుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆకాశవాణి ద్వారా 'మన్ కీ బాత్' ప్రశంగాల పరంపరలో 137 వ సంచికలో ఆయన ఈరోజు దేశ విదేశాల ప్రజలతో తన మనసులోని మాట పంచుకున్నారు. డ్రగ్స్ రహిత యువత డ్రగ్స్ రహిత భారతం అనే లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రచారం కేవలం ఒక లాంఛనం కాదని, యువతతో సహా ఎంతోమంది ప్రజలు ఇందులో పెద్దఎత్తున భాగస్వామ్యులవుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది భారతదేశ

యువత ఆరోగ్యం, సంతోషం ఉజ్వల భవిష్యత్తు కోసం చేసిన సామూహిక సంకల్పం అని ఆయన పేర్కొన్నారు.

**BYTE : PM**

మాదకద్రవ్యాల వ్యసనం అనేది కేవలం ఒక్క వ్యక్తిని మాత్రమే ముంచెత్తదని, దాని పరిణామాలను మొత్తం కుటుంబం సమాజం భరించాల్సి వస్తుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేవారిని, వ్యసనంతో పోరాడుతున్న వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చేవారిని ఆయన అభినందించారు. డ్రగ్స్ రహిత భారతదేశం కోసం ఒక శక్తివంతమైన నినాదాన్ని తీసుకురావాలని, డ్రగ్స్ రహిత జీవిత సందేశాన్ని చాటేలా పాటలను రూపొందించాలని యువ సంగీతకారులను మోదీ కోరారు. దేశంలో ప్రతిభావంతులైన కంటెంట్ క్రియేటర్లకు ఎలాంటి కొదవ లేదని, సమాజానికి ఈ విషయంలో సాయపడేలా వారు వివిధ భాషలలో కంటెంట్‌ను సృష్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**BYTE : PM**

వారి సృజనాత్మకతను సామాజిక మార్పుకు ఒక మాధ్యమంగా ఉపయోగించుకోవచ్చని ఆయన సూచించారు. 'పీఎం స్వనిధి యోజన' ద్వారా లక్షలాది మంది మహిళలు కొత్త శక్తిని పొందుతున్నారని ప్రధానమంత్రి తెలిపారు. మహిళా సాధికారతకు సంబంధించి ఈ అంశంపై ఎంత చర్చ జరగాలో అంతగా చర్చ జరగడం లేదని ఆయన అన్నారు. 'పీఎం స్వనిధి యోజన' లబ్ధిదారులలో సుమారు 46 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 35 లక్షల మంది మహిళలు ఈ పథకంతో అనుసంధానమై తమ వ్యాపారాలను విస్తరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక మహిళ వ్యాపారం వృద్ధి చెందినప్పుడు, ఆమె కుటుంబ భవిష్యత్తు కూడా దానితో పాటు పురోగమిస్తుందని, పిల్లలకు మెరుగైన విద్య అందుతుందని, గృహ అవసరాలు తీరుతాయని ఆ మహిళ ఆత్మవిశ్వాసం బలపడుతుందని ఆయన చెప్పారు. ఇది నిజంగానే మహిళా సాధికారతకు ఒక సజీవ ఉదాహరణ అని ఆయన అన్నారు.

**BYTE : PM**

పరిశుభ్రతకు ఒక అద్భుతమైన గుణం ఉందని ప్రధానమంత్రి తెలిపారు. ఒక ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం ప్రజల స్వంత నిబద్ధతగా మారినప్పుడు, అది ఆ ప్రాంత రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తుందని ఆయన చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిశుభ్రత దిశగా సాగుతున్న పరిశుభ్రత ప్రయత్నాలు నిరంతరం ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని ఆయన అన్నారు. నదీ తీరాలు, ఘాట్‌లతో సహా బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడానికి ఇతరులను ప్రేరేపించిన ఉత్తరప్రదేశ్‌లోని పత్వాయ్‌కి చెందిన ఆకాష్, రోహన్‌ల గురించి ఆయన ప్రస్తావించారు. అలాగే శ్రీ అమర్‌నాథ్ యాత్ర గురించి ప్రస్తావిస్తూ, అక్కడ 400 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ వ్యర్థాలను సేకరించి ప్రాసెస్ చేసినట్లు తెలిపారు. నేడు దేశంలో ఆడపిల్లల స్వప్నాల ప్రయాణం భూమి నుండి అంతరిక్షం వరకు ఎగురుతోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అటువంటి కలలను పెంపొందించుకుంటున్న వేలాది మంది అమ్మాయిలను ప్రపంచం నలుమూలల నుండి భారత్ ఒక్కచోటికి చేర్చుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మిషన్ శక్తిశాట్ అని పేరు పెట్టామని, దీని ద్వారా 108 దేశాలకు చెందిన 12 వేల మంది బాలికలు ఆవిష్కరణల రంగంలో ఉపగ్రహ సాంకేతికతను నేర్చుకునే అవకాశం లభిస్తోందని ఆయన వెల్లడించారు. పండుగలు, వేడుకలు కేవలం సాంప్రదాయాలను నిలబెట్టడమే కాకుండా, ఒకరితో ఒకరు కలుసుకునే అవకాశాలను కల్పిస్తాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో జన్మాష్టమి, విశ్వకర్మ పూజ వంటి అనేక ముఖ్యమైన పండుగలను భారత్ జరుపుకోనుందని తెలిపారు. కొన్ని నెలల్లో దీపావళి కూడా రానుందని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ఇప్పనుంచే క్రమంగా ప్రారంభమవుతున్నాయని చెప్పారు. ఈ పండుగ సీజన్‌లో ప్రజలందరూ 'వోకల్ ఫర్ లోకల్' (స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత)గా మారాలని ఆయన గట్టిగా కోరారు.

**BYTE : PM**

**NSD**

**-----------------------------**

**OVERALL NEPAL FLOOD**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య 734కి చేరింది, మృతదేహాల వెలికితీత కొనసాగుతోంది. ఈ విపత్తు తర్వాత ఇప్పటికీ దాదాపు 2,500 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. విపత్తు సంభవించిన ఐదవ రోజు కూడా గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటివరకు చిత్రవన్‌లో 259, నవల్‌పరాసి తూర్పులో 184, నవల్‌పరాసి పశ్చిమలో 82, గోర్ఖా జిల్లాలలో 58 మృతదేహాలను వెలికితీశారని నేపాల్ నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (NDRRMA) వెల్లడించింది. 85 మంది భద్రతా సిబ్బంది, 320 మంది విదేశీయులతో సహా మొత్తం 2,498 మంది గల్లైనట్లు అధికారులు తెలిపారు. ప్రభావిత జిల్లాల నుండి 227 మంది విదేశీయులతో కలిపి మొత్తం 8,186 మందిని రక్షించినట్లు తెలిపారు. భోటే కోషి నదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం కొత్తగా హెచ్చరిక జారీ చేసింది. నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. మరోవైపు, ఈ వరద విషాదం తర్వాత ఇప్పటివరకు 108 మంది భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. 275 మంది భారతీయ పౌరులు, ఇతర దేశాల జాతీయత కలిగిన 128 మంది భారతీయ సంతతి వ్యక్తులు ఇంకా కనుపించలేదు.

**NSD**

-----------------------------

**PM – UZBEKISTAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తాష్కెంట్‌లో ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. ప్రెసిడెన్షియల్ పాలెస్‌లో ఇద్దరు నేతలు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలకు సంబంధించిన రంగాలలో సహకారంపై సమీక్ష జరుపుతున్నారు. ఈ సందర్భంగా పలు అవగాహన ఒప్పందాలు (MoUs) కుదిరే అవకాశం ఉంది. ఈరోజు ఉజ్బెకిస్తాన్ యోగా ఫెడరేషన్ నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మొదట పాల్గొన్నారు. ఆ తర్వాత ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ భవనానికి

చేరుకున్న ఆయనకు ఘనంగా లాంఛనప్రాయ స్వాగతం లభించింది. ప్రస్తుతం ఇద్దరు నేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటున్నారు.

**NSD**

-----------------------------

**VP – KERALAM**

రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు కేరళ చేరుకుంటారు. అలప్పుళలో జరిగే 'కేరళ కౌముది' దినపత్రిక జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పతనంతిట్ట జిల్లాలోని ప్రసిద్ధ ఆరన్ముల పడవ రేసును (Aranmula Boat Race) ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ సాయంత్రం తిరువనంతపురంలో జరిగే ఓనం టూరిజం వీక్ వేడుకల గ్రాండ్ ముగింపు పరేడ్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభిస్తారు.

**NSD**

-----------------------------

**MANDAVIYA-SUNDAY ON CYCLE**

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' 88వ ఎడిషన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య ఈరోజు పాల్గొన్నారు. బ్రిక్స్ (BRICS) సహకారంతో జాతీయ క్రీడా దినోత్సవ ప్రత్యేక ఎడిషన్‌గా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సైక్లింగ్ పౌరులలో బాగా ప్రాచుర్యం పొందిందని డాక్టర్ మాండవ్య తెలిపారు. సైక్లింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ.. ఇది ఒక అత్యుత్తమ వ్యాయామమని, కాలుష్య రహిత వాతావరణానికి, ట్రాఫిక్ రద్దీ సమస్యకు ఇది ఒక సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**CRICKET-WOMEN'S T20 ASIA CUP**

మహిళల క్రికెట్‌లో, టీ20 ఆసియా కప్ టోర్నమెంట్ లో భారత జట్టు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈరోజు థాయ్‌లాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ భారత

కాలమానం ప్రకారం రాత్రి 8:30 గంటలకు ప్రారంభమవుతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

**NSD**

**----------------------------**

**MANN KI BAAT**

Prime Minister Narendra Modi has said that the 'Nasha-mukt Yuva for Viksit Bharat' campaign is gaining momentum rapidly across the country. Sharing his thoughts in the Mann Ki Baat programme on Akashvani this morning, Mr Modi expressed happiness that the campaign with the goal for drug-free youth and a drug-free India is not merely a formality as many people, especially the youth are joining it in large numbers. He said, this is the collective resolve for the health, happiness, and bright future of India's youth. **(BYTE : PM)** The Prime Minister said, drug addiction does not just engulf a single individual but the entire family and society bear the consequences. He commended those who raise awareness against drugs and step forward to help individuals struggling with addiction. Mr Modi asked people to come up with a powerful slogan for a drug-free India and young musicians to create songs that convey the message of a drug-free life. He said, the country has no shortage of excellent content creators. Mr Modi urged them to create content in various languages to help society in this endeavor. He said, they can use their creativity as a medium for social change. **(BYTE : PM)** The Prime Minister said, lakhs of women are gaining new strength through the 'PM SVANidhi Yojana'. He said, this aspect of 'women empowerment' is not discussed as much as it should be. Mr Modi said, Women account for approximately 46 percent of the beneficiaries of the 'PM SVANidhi Yojana'. He said, around 35 lakh women across the country are expanding their businesses by connecting with this scheme. Mr Modi spoke about Babita Sharma of Ghaziabad and T.S. Ningamma from Bengaluru who have benefited from the scheme. He said, when a woman's business grows, the future of her entire family advances along with it, children receive a better education, household needs are met, and the woman's self-confidence is strengthened. He said, this is, indeed, a living example of women's empowerment. The Prime Minister said, cleanliness has a remarkable quality. He said, when the resolve to keep a place clean becomes the people's own commitment, it completely changes the identity of that place.Mr Modi said, such efforts towards cleanliness in various parts

of the country constantly inspire people. He mentioned about Akash and Rohan of Patwai in Uttar Pradesh who inspired others to clean up public places including river ghats. The Prime Minister also spoke about Shri Amarnath Yatra where more than 400 metric tonnes of waste was collected and processed. Mr Modi said, today the flight of the country's daughters' dreams is soaring from the earth to outer space. He said, India is bringing together thousands of daughters who are nurturing such dreams, from across the globe. The Prime Minister said, the initiative is named 'Mission ShaktiSAT, and through it, 12 thousand girl students from 108 countries are getting the opportunity to learn satellite technology in the field of innovation. The Prime Minister said, the festivals and celebrations not only uphold the traditions but also provide with opportunities to connect with one another. He said, in the coming days, India is set to celebrate several more significant festivals like Janmashtami and Vishwakarma Puja. Deepawali is also approaching in a few months, and preparations for it are already gradually underway. He urged people to become 'Vocal for Local during this festive season.

**OVERALL NEPAL FLOOD:** The death toll from flash floods in central Nepal has risen to 734 today, with more bodies being recovered. Nearly 2,500 people are still missing following the disaster. Bodies have been recovered from all eight affected districts as rescuers race against time to search for those missing and rescue those stranded on the fifth day since the disaster. The National Disaster Risk Reduction and Management Authority (NDRRMA) of Nepal said, so far, 259 dead bodies have been recovered from Chitwan, 184 from Nawalparasi East, 82 from Nawalparasi West and 58 from Gorkha districts. It said that 2,498 people are also missing, including 85 security personnel and 320 foreigners. Rescuers have so far evacuated 8,186 people from the affected districts, including 227 foreigners, it said. The Nepal government has issued fresh alert for flood in Bhote Koshi River and urged residents living along the river to remain cautious. External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that 108 Indian nationals have been rescued so far in Nepal following flash flood tragedy.

**VP – KERALAM:** Vice President C.P. Radhakrishnan will arrive in Keralam today for a two-day official visit. He will attend the jubilee celebrations of the Kerala Kaumudi daily in Alappuzha. Following this, Vice President will inaugurate the Aranmula Boat Race in Pathanamthitta district. In the evening, the Vice President will flag off the grand concluding parade of the Onam Tourism Week celebrations in Thiruvananthapuram.

**MANDAVIYA-SUNDAY ON CYCLE:** Union Minister of Youth Affairs and Sports Dr Mansukh Mandaviya today participated in the 88th edition of Fit India Sundays on Cycle in New Delhi. The event was a special National Sports Day edition of the initiative, organised in collaboration with BRICS at the Jawaharlal Nehru Stadium. Talking to the media, Dr Mandaviya said that cycling has become popular among citizens. Highlighting the importance of Cycling, the Minister said that it is an excellent form of exercise, key to a pollution-free environment, and an effective solution to traffic congestion.